31వ వసంతంలోకి
చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా
ఆదివారం 12 ఏప్రిల్ 2026 పేజీలు : 8

# జగిత్యాలలో 20న కేసీఆర్ బహిరంగ సభ



చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 11: జగిత్యాల జిల్లాలో బిఆర్ఎస్ భారీ బహిరంగ సభకు సిద్ధమైంది. మాజీ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఈ నెల 20న సాయంత్రం 5 గంటలకు జగిత్యాలలో నిర్వహించే బహిరంగ సభకు హాజరవుతుండగా నాయకులు ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా కేంద్రంలోని మోతే రోడ్డులో ఈ సభ జరగనుంది. ఈ సభలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకోనున్నారు. సభ ఏర్పాట్లలో భాగంగా జీవన్ రెడ్డి, ఉమ్మడి జిల్లా బీఆర్ఎస్ నేతలతో కలిసి వివిధ ప్రదేశాలను పరిశీలించారు.

**స్థలాల పరిశీలించిన మాజీ మంత్రులు**

జిల్లా కేంద్రంలోని ఎస్ కే ఎన్ ఆర్ డిగ్రీ కాలేజీ గ్రౌండ్, మోతే రోడ్, ఇతర కాలేజీ ప్రాంగణాలను నాయకులు పరిశీలించారు. -2లో

## మత్తు పదార్థాల నిర్మూలనకు
# సమిష్టి కృషి అవసరం

**జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్**



చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 11 : మత్తు పదార్థాల నిర్మూలనకు సమిష్టి కృషి అవసరమని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లాలో మత్తు పదార్థాల వినియోగాన్ని నిర్మూలించేం దుకు, వ్యసనానికి గురైన వ్యక్తులను తిరిగి సాధారణ జీవన విధానంలోకి తీసుకురావడానికి హెల్త్, పోలీస్ శాఖలు సంయుక్తంగా చేపడుతున్న కార్యక్రమా లలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న డి-అడిక్షన్ సెంటర్ను సందర్శించారు. ఈ సంద ర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుత సమా జంలో డ్రగ్స్ సమస్య ఒక పెద్ద సవాలుగా మారిందని, దీన్ని సమర్థవం తంగా ఎదుర్కొనేందుకు ప్రత్యేకంగా "ఈగల్ టీం"ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ బృందం ద్వారా డ్రగ్స్ నియంత్రణ, అవగాహన కార్యక్రమాలు, పర్యవేక్షణ చర్యలు మరింత బలోపేతం చేయబడుతున్నాయని వివరించారు. మత్తు పదార్థాల వినియోగం వలన ఆరోగ్య సమస్యలు మాత్రమే కాకుండా కుటుంబ సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు, నేరాలకు దారితీసే పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఎస్పీ పేర్కొన్నారు. డ్రగ్స్ నిర్మూలన అనేది కేవలం లా అండ్ ఆర్డర్ సమస్య మాత్రమే కాకుండా ఇది ఒక సామాజిక సమస్య, ప్రజా ఆరోగ్య సమస్య కూడా అని స్పష్టం చేశారు. కావున దీన్ని పూర్తిస్థాయిలో నిర్మూలించాలంటే అన్ని వర్గాల ప్రజలు సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా యువత ఈ వ్యసనాలకు గురికాకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజంలోని ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మత్తు పదార్థాలు వ్యక్తి జీవితాన్ని పూర్తిగా దెబ్బతీసే ప్రమాదకరమైన అలవాటు అని పేర్కొంటూ, డి-అడిక్షన్ -2లో

## జ్యోతిబాపూలే సేవలు
# మరువలేనివి



**మాజీ మంత్రులు టి.జీవన్ రెడ్డి, కొప్పుల ఈశ్వర్**

చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 11 : జ్యోతిబాపూలే సేవలు మరువలేనివని మాజీ మంత్రులు టి.జీవన్‌రెడ్డి, కొప్పుల ఈశ్వర్ లు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డు కాలనీలోని మహాత్మా జ్యోతిబాపూలే విగ్రహానికి ఆయన జయంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్త్రీల విద్యకు పాఠశాలలను ప్రారంభించిన మహనీయుడని, తన భార్య సావిత్రీబాయికి స్వయంగా చదువు నేర్పి, ఆమెను దేశంలోనే మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్దారు. వారిద్దరూ కలిసి అట్టడుగు వర్గాల విద్యాభివృద్ధికి కృషి చేశారు. కుల వివక్షకు వ్యతిరేకంగా, సమానత్వం కోసం పూలే సత్యశోధక సమాజ్ను స్థాపించారన్నారు. మూఢనమ్మకాలను వీడి, ప్రతి ఒక్కరూ ఆత్మగౌరవంతో జీవించాలని సూచించారు. సామాజిక చైతన్యం, అస్పృశ్యత నివారణకు ఆయన ఎంతో కృషి చేశారు. బిఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎల్.రమణ, కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు పాల్గొన్నారు.

# జ్యోతిబాపూలే స్ఫూర్తితో ముందుకు సాగుదాం

**-చదువును నమ్ముకుని ఉన్నతంగా ఎదగాలి**
**-కలెక్టర్ చిత్రా మిశ్రా**



చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 11 : సమాజ సంఘసంస్కర్త, జ్ఞానమే వికాసమని చెప్పి బాలికల విద్య కోసం కృషి చేసిన మహాత్మా జ్యోతిబా పూలే స్ఫూర్తితో మనందరం ముందుకు సాగుదామని కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని శనివారం జిల్లా కేంద్రంలో శాతవాహన యూనివర్సిటీ వద్ద జ్యోతిబాపూలే విగ్రహా నికి కలెక్టర్.. డీసీసీ అధ్యక్షుడు, చొప్ప దండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం , కరీం నగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, అద నపు కలెక్టర్ (రెవిన్యూ) లక్ష్మీ కిరణ్, ఆర్డీవో మహేశ్వర్, నగరం మేయర్ శ్రీని వాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నా యకులతో కలిసి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. ఏప్రిల్ నెలలో మహనీయులు జన్మించారన్నారు. సమాజానికి పూలే అసమాన సేవలు అందించారన్నారు. చదువుతోనే సమాజంలో గుర్తింపు, గౌరవం సాధ్యమని.. చదువును నిర్లక్ష్యం చేయవద్దని యువతకు సూచించారు. ఆ రోజుల్లోనే చదువు గొప్పతనం -2లో

# అబ్బురపరిచిన అల్ఫోర్స్ బిజినెస్ కాన్సెప్ట్స్




చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 11 : విద్యార్థులకు వ్యాపార లావాదేవీల గురించి తెలియపరచవలసిన అవసరం చాలా ఉన్నదని మరియు వీటి ద్వారా వారికి డబ్బు యొక్క ప్రాముఖ్యతను తెలియపరచిన వాళ్ళమవుతామని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి గారు కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో వినూత్నంగా సృజనాత్మకంగా ఏర్పాటు చేసినటువంటి అల్ఫోర్స్ బిజినెస్ కాన్సెప్ట్స్ కార్యక్రమం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజువారి కార్యకలాపాలలో వ్యాపారం చాలా కీలకంగా వ్యవహరిస్తుందని మరియు ఈ వ్యాపారం గురించి విద్యార్థులకు తెలియజేయాలని తద్వారా వారు డబ్బులను పోగు చేసుకుంటారని అదేవిధంగా ఏ వస్తువు ఏ విధంగా మనకు ఉపకరిస్తుందో తెలుస్తుందని వారు చెప్పారు. నేడు ప్రపంచాన్ని శాసిస్తున్నటువంటి వ్యాపారరంగంలో అనేక రకాలుగా లావాదేవీలు చోటు చేసుకుంటాయని అదేవిధంగా వ్యాపారాలు వివిధ రకాలుగా నిర్వహించడం జరుగుతుందని ప్రధానంగా దేశ విదేశాల్లో ట్రేడింగ్ ద్వారానే మన దేశ అభివృద్ధి తెలుస్తుందని మరియు వ్యక్తిగత అభివృద్ధి సైతం వ్యాపారం ద్వారా తెలుస్తుందని -2లో

## ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి



**చురకలు విలేకరి, కొడిమ్యాల, ఏప్రిల్ 11 :** కొడిమ్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ముందు మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను శనివారం అంబేద్కర్ సంఘాల నాయకులు కొత్తూరి స్వామి, ఎలగుర్తి రవి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి కొత్తూరి స్వామి మాట్లాడుతూ మహాత్మ × జ్యోతిరావు పూలే కుల నిర్మూలన కోసం అణగారిన వర్గాల కోసం మహిళలు హక్కుల కోసం వారు చదువుకోలేని పరిస్థితుల్లో అందరూ చదువుకొని అన్ని రంగాల్లో ముందుండాలని అందరికీ సమాన హక్కు ఉండాలని సొంతంగా పాఠశాలలు నిర్మించి మహిళలకు విద్యను అందించిన మహోన్నత సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే అని అన్నారు.ఈ కార్యక్రమంలో కొడిమ్యాల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పర్లపల్లి ప్రసాద్, రామకృష్ణ పురం సర్పంచ్ నేరళ్ల మహేష్, కొల్లాపురం రమేష్, పార్లపల్లి ప్రభుదాస్, చిట్టి పాక రమేష్, పర్లపెల్లి అఖిల్, మహంకాళి గంగ రాజం, రామంచ లక్ష్మణ్, కొత్తూరు శంకర్, పెంట మల్లేశం, కొత్తూరు సతీష్, లింగంపల్లి శంకర్, కట్ల స్వామి, లింగంపల్లి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## కుల వివక్ష లేని సమాజ నిర్మాణానికి పూలే కృషి

**-ఎమ్మార్పిఎస్ జిల్లా నేత సతీష్**



**జగిత్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11 :** భారతదేశ సామాజికవిప్లవ పితామహుడు,అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు జగిత్యాలజిల్లా కేంద్రంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్, సీనియర్ నాయకులు నక్క సతీష్ ఈ సందర్భంగా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పూలే సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల వివక్ష లేని సమాజాన్ని నిర్మించేందుకు పూలే చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు .అణగారిన వర్గాలకు, మహిళలకు విద్యను అందించడం ద్వారానే సామాజిక మార్పు సాధ్యమని నమ్మిన గొప్ప మహనీయుడు పూలే అని కొనియాడారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని నేటి యువత ముందుకు సాగాలని, హక్కుల సాధన కోసం పోరాడాలని పిలుపునిచ్చారు.

## జగిత్యాలలో 20న కేసీఆర్ బహిరంగ సభ

**మొదటి పేజీ తరువాయి...** ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్ రావు , కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ , ఎమ్మెల్సీ రమణ , లోక్ బాపు రెడ్డి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తదితరులు.పాల్గొన్నారు.

**లక్షమంది హాజరు లక్ష్యం...**

**జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు విద్యాసాగర్ రావు...**

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్ రావు మాట్లాడుతూ ఈ నెల 20న మోతే రోడ్డులో జరిగే కేసీఆర్ సభకు భారీగా జనసమీకరణ జరుగుతుందని తెలిపారు. సుమారు లక్షమంది హాజరు కావాలని లక్ష్యంగా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ప్రజలు కేసీఆర్ సభకు రావడానికి సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు.

**రెండున్నర సంవత్సరాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది.**

**మాజీ మంత్రి జీవన్ రెడ్డి...**

మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ తన శేష జీవితంలో కేసీఆర్‌తో కలిసి పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. రాష్ట్రంలో మార్పు రావాలంటే కేసీఆర్ రావాలని, రేవంత్ రెడ్డి వెళ్లిపోవాలని వ్యాఖ్యానించారు. రెండున్నర సంవత్సరాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.

# మత్తు పదార్థాల నిర్మూలనకు సమిష్టి కృషి అవసరం

**మొదటి పేజీ తరువాయి...** సెంటర్ అనేది వ్యసనానికి గురైన వారికి ఒక రెండవ అవకాశమని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని సూచించారు.అదేవిధంగా జిల్లాలో మత్తు పదార్థాల సరఫరా, రవాణా, విక్రయాలపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారని, ఎవరైనా ఇటువంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు ఎక్కడైనా మత్తు పదార్థాల వినియోగం లేదా విక్రయాలపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.సంజయ్ మాట్లాడుతూ యువత దేశానికి అతి పెద్ద సంపద అని, యువత



సన్మార్గంలో నడవడం చాలా అవసరమని పేర్కొన్నారు. ముఖ్యంగా యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా మంచి మార్గంలో నడుచుకుంటూ తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని సూచించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రెండు ప్రత్యేక వార్డులను డి-అడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సెంటర్లో ఎంత సీరియస్ కేసులైనా సమర్థవంతంగా చికిత్స అందించే నిపుణ వైద్యులు అందుబాటులో ఉన్నారని పేర్కొన్నారు. చికిత్సతో పాటు అవసరమైన మందులు, సేవలు ప్రభుత్వం తరఫున ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. యువత బాగుంటేనే దేశం బాగుంటుందని, అందువల్ల యువత మత్తు పదార్థాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రతి పాఠశాల, కళాశాలలో యాంటీ డ్రగ్స్ కమిటీలను ఏర్పాటు చేసి డ్రగ్స్ వల్ల కలిగే దుష్ప్రభావాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయంలో ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మత్తు పదార్థాల నిర్మూలన మరియు వాటి వల్ల కలిగే దుష్పరిణామాలపై నిర్వహించిన వివిధ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఎస్పీ, ఎమ్మెల్యేల చేతుల మీదుగా బహుమతులు, సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, పోలీస్ అదికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జ్యోతిబాపూలే స్ఫూర్తితో ముందుకు సాగుదాం

**మొదటి పేజీ తరువాయి....** తెలుసుకొని.. బాలికలకు విద్య అందించేందుకు పాఠశాలలు, అనాథల కోసం ఆశ్రమాలు ఏర్పాటు చేసిన మహనీయుడని పేర్కొన్నారు.చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ 200 ఏళ్ల కిందటే అన్ని సమస్యలకు చదువే పరిష్కారమని నమ్మి.. బాలికల విద్యను ప్రోత్సహించారని గుర్తు చేశారు.అంబేద్కర్ ముగ్గురు గురువుల్లో ఒకరైన పూలే కుల వివక్ష, అంటరానితనం, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పోరాటం చేశారని పేర్కొన్నారు.పూలే స్ఫూర్తితో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ సమాజంలో అంతరాలు తగ్గించేందుకు కృషి చేస్తుందని వివరించారు. అందులో భాగంగా యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేస్తుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అందరం కలిసి కృషి చేద్దామని పిలుపునిచ్చారు.సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ చదువుతోనే జ్ఞానం లభిస్తుందని.. జ్ఞానంతో మన సమస్యలు మనమే పరిష్కరించుకుని శక్తి వస్తుందని పేర్కొన్నారు. తన భార్య సావిత్రిబాయి కి చదువు చెప్పి ఉపాధ్యాయురాలు చేసిన ఘనత ఆ మహనీయుడి సొంతమని గుర్తు చేశారు.మేయర్ శ్రీనివాస్ మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి పూలే ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. సామాజిక అడ్డంకులను దాటుకుని బాలికలు చదువుకునేలా పాఠశాలలు ఏర్పాటు చేశారన్నారు.డిప్యూటీ మేయర్ సునీల్ రావు మాట్లాడుతూ.. ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్న పూలే.. అన్నివర్గాల అభ్యున్నతికి కృషి చేశాడని వివరించారు. ఈ సందర్భంగా పలువురు పూలే జీవితం గురించి వివరించారు. అనంతరం అంబేద్కర్, పూలే ఆలోచనలపై రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ కుల సంఘాల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## అబ్బురపరిచిన అల్ఫోర్స్ బిజినెస్ కాన్సెప్ట్స్

**మొదటి పేజీ తరువాయి....** వారు చెప్పారు. వ్యాపారం చక్కగా కొనసాగించినట్లయితే సమాజాభివృద్ధి చాలా చోటు చేసుకుంటుందని మరియు తలసరి ఆదాయం కూడా పెరుగుతుందని చెప్పారు. వివిధ రకాల వ్యాపార ప్రమాణాలను సైతం విద్యార్థులకు తెలియపరిచారు. ప్రదర్శనలో భాగంగా విద్యార్థులు వివిధ రకాల అంశాలను చాలా సృజనాత్మకంగా వివిధ రకాల రూపాలలో ప్రదర్శించారని మరియు ముఖ్య విషయాన్ని. వేడుకలలో భాగంగా పలు అంశాలు ప్రధానంగా సారీస్, బట్టలు, దుస్తులు, కుర్తి, ఇమిటేషన్ జ్యువలరీ, క్రాఫ్ట్, టోపీలు, గూగుల్ వాచెస్, పర్ఫ్యూమ్స్, స్టేషనరీ, బెలూన్ షూటింగ్, ఫుడ్ కోర్ట్ బండార్, పాప్కార్న్ స్టాల్, డ్రైఫ్రూట్స్, సమోసా, పానీ పూరి, షేర్ కుర్మా, ఐస్ క్రీమ్, స్టాల్ ఫ్రూట్ సలాడ్, చెరుకు రసం, బట్టర్ మిల్క్, దోసకాయ స్టాల్, మాంగో డిలైట్, చాక్లెట్ ట్రీట్, తదితరులు చాలా ఆకర్షణీయంగా నిలిచాయి. విద్యార్థులు ప్రదేశించినటువంటి విధానాలు చాలా ఆలోచింపచేయడమే కాకుండా నిజమైన మార్కెట్ ను తలపించే విధంగా ప్రదర్శనను రూపొందించారు.జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించిన అనంతరం ఉత్సాహపరిచారు మరియు ప్రోత్సాహం అందించిన తల్లిదండ్రులు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు చక్కటి పాత్ర పోషించినటువంటి విద్యార్థుల యొక్క పాత్ర మరియు తెలిపిన విధానం చాలా స్ఫూర్తిదాయకమని వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# జ్ఞాన వికాసానికి గ్రంథాలయాలే గమ్యస్థానాలు

**-జగిత్యాల వేదికగా వినూత్న సంకల్పం**
**-ఓటమే గెలుపుకు పునాది**
**-ప్రజాసేవయే పరమావధి: అభినందన సభలో మంత్రి స్ఫూర్తిదాయక ప్రసంగం**



**రామ కిష్టయ్య సంగన భట్ల**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్**
**కాలమిస్ట్...9440595494**

జగిత్యాల జిల్లా కేంద్రంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా ధర్మపురి క్షేత్రానికి చెందిన సంగన భట్ల దినేష్ బాధ్యతల స్వీకరణోత్సవం కేవలం ఒక అధికారిక కార్యక్రమంగా కాకుండా, రాజకీయ నిబద్ధతకు,సేవా సంకల్పానికి మరియు విద్యా విజ్ఞాన విస్తరణకు ఒక దిక్సూచిలా నిలిచింది.ఈ అభినందన సభలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేసిన ప్రసంగం సభికులను ఆలోచింప జేయడమే కాకుండా,ప్రజా జీవితంలో ఉండాల్సిన నైతిక విలువలను పునరుద్ఘాటించింది.రాజకీయ ప్రస్థానం లో ఎదురుదెబ్బలు తగిలినప్పుడు కుంగిపోకుండా, ఓటమి నుండే గెలుపు పాఠాలను నేర్చుకున్నానని ఆయన చెప్పిన మాటలు కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. 2009 నుండి 2024 వరకు సుదీర్ఘ కాలం పాటు అనేక రాజకీయ ఒడిదుడుకులు ఎదురైనప్పటికీ,పదవుల కోసం పాకులాడకుండా,సిద్ధాంతాలకు కట్టుబడి ఒకే పార్టీలో కొనసాగడం ఆయన రాజకీయ పరిణతికి,నైతికతకు నిదర్శనం.రాజకీయాలంటే కేవలం అధికారం మాత్రమే కాదని,అది నిరంతర ప్రజా సేవ అని,ఇచ్చిన మాట కోసం నిలబడే ధైర్యమని ఆయన తన ప్రసంగం ద్వారా చాటి చెప్పారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంపై మంత్రి లక్ష్మణ్ కుమార్ తన అచంచల విశ్వాసాన్ని వ్యక్తపరుస్తూ, పీసీసీ అధ్యక్షుడి స్థాయి నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి వరకు రేవంత్ రెడ్డి అందించిన ప్రోత్సాహం మరువలేనిదని కొనియాడారు.అలాగే ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు వంటి అగ్రనేతల సమష్టి కృషి వల్లనే రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం సాధ్యమైందని,అదే స్ఫూర్తితో జిల్లా అభివృద్ధికి బాటలు వేస్తామని ప్రకటించారు.ముఖ్యంగా ధర్మపురి క్షేత్ర అభివృద్ధిపై ఆయన ప్రత్యేక దృష్టి సారించారు.రాబోయే 2027 గోదావరి పుష్కరాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు,యాత్రికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కోట్లాది రూపాయల నిధులను వెచ్చించనున్నట్లు వెల్లడించారు. ధర్మపురిలో ప్రజల చిరకాల వాంఛ అయిన బస్ డిపో, రెవెన్యూ డివిజన్ ఏర్పాటుతో పాటు, మౌలిక సదుపాయాల కల్పనలో రాజీ పడబోమని స్పష్టం చేశారు.ఈ సభలో ప్రధానంగా చర్చకు వచ్చిన అంశం గ్రంథాలయాల పునరుద్ధరణ మరియు విజ్ఞాన వ్యాప్తి."జీవితం కేవలం వినోదాల కోసమే కాదు, అది విజ్ఞానాన్వేషణకు దారి తీయాలి" అని మంత్రి చేసిన వ్యాఖ్య సామాజిక చైతన్యానికి మారు పేరుగా నిలిచింది.ఒక నాగరిక సమాజం నిర్మించ బడాలంటే అది పుస్తకాల ద్వారా,జ్ఞానం ద్వారానే సాధ్యమని ఆయన నొక్కి చెప్పారు. గ్రంథాలయాలు కేవలం పుస్తకాల నిలయాలుగా మాత్రమే కాకుండా, నిరుద్యోగ యువతకు పోటీ పరీక్షల శిక్షణ కేంద్రాలుగా,విజ్ఞాన భాండాగారాలుగా మారాలని ఆకాంక్షించారు. ప్రతి గ్రామంలో రీడింగ్ రూమ్‌లు ఏర్పాటు చేయడం, డిజిటల్ లైబ్రరీలను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా తెలంగాణ గడ్డను 'జ్ఞాన తెలంగాణ'గా మార్చాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని ఆయన వివరించారు.ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మరియు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కూడా ఈ సందర్భంగా రాజకీయాల్లో విధేయతకు దక్కే గుర్తింపు గురించి ప్రస్తావించారు. కష్టకాలంలో పార్టీని నమ్ముకున్న నాయకులకు,కార్యకర్తలకు సముచిత స్థానం కల్పించడమే ప్రజాస్వామ్య బద్ధమైనపాలన అనివారు అభిప్రాయ పడ్డారు.పార్టీ పటిష్టత కోసం అహర్నిశలు శ్రమించిన వారికి పదవులు లభించినప్పుడు,అది సామాన్య కార్యకర్తల్లో నమ్మకాన్ని పెంచుతుందని పేర్కొన్నారు .సీనియర్ నాయకత్వం మరియు యువ రక్తం కలగలిసి పనిచేసినప్పుడే జిల్లాలో సర్వతోముఖాభివృద్ధి సాధ్యమవుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ అధ్యక్షుడు రియాజ్ అహ్మద్‌తన ప్రసంగంలో గ్రంథాలయాల ఆర్థిక పరిపుష్టిపై కీలక విశ్లేషణ చేశారు.గతంలో స్థానిక సంస్థల నుండి వసూలు చేసే 8 శాతం లైబ్రరీ సెస్ నేరుగా గ్రంథాలయాల అభివృద్ధికి వినియోగించబడేదని, అయితే ఇటీవలి కాలంలో ఆ నిధులు ప్రభుత్వ ఖజానాకు మళ్లించడం వల్ల గ్రంథాలయాల నిర్వహణ భారంగా మారిందని ఆయన గుర్తు చేశారు. ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, సెస్ నిధులను తిరిగి గ్రంథాలయాలకే దక్కేలా చూస్తామని హామీ ఇచ్చారు.పుస్తక పఠనం తగ్గిపోతున్న ప్రస్తుత కాలంలో, విద్యార్థులను తిరిగి గ్రంథాలయాల వైపు మళ్లించేందుకు వినూత్న కార్యక్రమాలు చేపట్టాలని ఆయన సూచించారు.జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన దినేష్, తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా,జిల్లాలోని అన్ని గ్రంథాలయాలను ఆధునీకరిస్తానని ప్రతిజ్ఞ చేశారు.జగిత్యాల జిల్లాను రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన 'జ్ఞాన జిల్లా'గా తీర్చిదిద్దడమే తన ఆశయమని పేర్కొన్నారు.ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్న జిల్లా కేంద్ర గ్రంథాలయ భవనాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, అక్కడ అత్యాధునిక డిజిటల్ వసతులు, ఏసీ రీడింగ్ రూమ్‌లు, వైఫై సదుపాయం కల్పించాలని మంత్రిని కోరారు. పేద విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ అందించేలా ప్రణాళికలు రూపొందిస్తామని ఆయన వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకత్వం మొత్తం ఏకతాటిపై నిలిచి తమ సంఘీభావాన్ని ప్రకటించింది. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నందయ్య, పీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు, కోరుట్ల పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు, జగిత్యాల,ధర్మపురి మున్సిపల్ చైర్‌పర్సన్ వాణీ శ్రీనివాస్, వేముల నాగలక్ష్మి తదితరులు గ్రంథాలయాల ప్రాముఖ్యతను, సామాజిక మార్పులో విద్యా పాత్రను కొనియాడారు.విద్యావంతులైన యువత రాజకీయాల్లోకి రావడం వల్ల వ్యవస్థలో పారదర్శకత పెరుగుతుందని వారు అభిప్రాయపడ్డారు. కేవలం భౌతిక సంపదను సృష్టించడం కంటే, జ్ఞాన సంపదను పెంపొందించడమే శాశ్వతమైన అభివృద్ధి అని ఈ సభ సందేశం ఇచ్చింది. ఉభయ భాషా పండితులు గుండి శ్రీనివాస్ సన్మానపత్రం సమర్పించారు.వ్యక్తిత్వ వికాస నిపుణులు ,ఎల్ఐ సి అధికారి దివాకర్ వ్యాఖ్యానం ఆకట్టుకుంది.చివరగా, ఈ అభినందన సభ జగిత్యాల జిల్లా రాజకీయాల్లో ఒక నూతన అధ్యాయానికి నాంది పలికింది. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నాయకత్వంలో జిల్లా అభివృద్ధి పథంలో పయనిస్తుందనే నమ్మకం ప్రజల్లో కలిగింది.రాజకీయాల్లో నీతి, నిజాయితీ, ఓర్పు ఉంటే ఏదో ఒక రోజు గుర్తింపు లభిస్తుందని మంత్రి తన వ్యక్తిగత అనుభవం ద్వారా నిరూపించారు. అభివృద్ధి అంటే కేవలం రోడ్లు, భవనాలు మాత్రమే కాకుండా, మారుమూల గ్రామాలలోని విద్యార్థులకు కూడా ప్రపంచ స్థాయి విజ్ఞానాన్ని అందించడమే అని ప్రభుత్వం భావిస్తోంది . గ్రంథాలయాల బలోపేతం ద్వారా సమాజంలో చైతన్యాన్ని తీసుకు రావాలన్న సంకల్పం నెరవేరితే, జగిత్యాల జిల్లా విజ్ఞాన గనిగా మారుతుందనడంలో సందేహం లేదు.ఈసభ ద్వారా వెలువడిన రాజకీయ, సామాజిక సందేశాలు రాబోయే రోజు ల్లో జిల్లా పురోగతికి బాటలు వేస్తాయని ఆశించవచ్చు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగించడమే పరమావధిగా పెట్టుకున్న ప్రజాప్రతి నిధుల సమక్షంలో విజయవంతంగా ముగిసింది.

# డబ్బాలో ఘనంగా పూలే జయంతి వేడుకలు



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 11 :** ఇబ్రహీంపట్నం మండల కేంద్రంతో పాటు డబ్బా వర్షకొండ గ్రామంలో శనివారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. డబ్బా గ్రామంలో మత్స్య కార్మికులు సొసైటీ చైర్మన్ సల్వాల రాజేశ్వర్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే 199 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాల వేశారు. ఆయన చేసిన సేవలను గుర్తు చేస్తూ ఆయన ఆశయాలను కొనసాగించాలని కొనియాడారు. ఈ కార్యక్రమానికి డబ్బా సర్పంచ్ పుప్పాల లక్ష్మి మహేష్, ఉపసర్పంచ్ రాపల్లి మహేష్ పాల్గొని విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం ముదిరాజ్ సంఘ భవనంలో సర్పంచ్ గా గెలిచిన పుప్పాల లక్ష్మి మహేష్ లను, ఉప సర్పంచ్ రాపల్లి మహేష్, వార్డు సభ్యుడు బైండ్ల విశాలు ను ముదిరాజ్ కులస్తులు ఘనంగా సాల్వాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పుప్పాల నర్సయ్య, హైకోర్టు న్యాయవాది రాపల్లి శివకుమార్ ,డబ్బా గ్రామ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు బైండ్ల సంజీవ్, పుప్పాల గజేందర్, కాంగ్రెస్ నాయకులు జాన శంకర్, బొజ్జ నరేందర్, నేమూరి శ్రీనివాస్, రాజారెడ్డి, గరిగే ప్రసాద్, బొజ్జ పెద్ద మల్లయ్య, బొజ్జ అశోక్, బొజ్జ మహేష్, సల్వాల ప్రవీణ్,నేమూరి సత్తన్న, తోకల దావీద్, బొజ్జ మహేష్ , ముదిరాజ్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**చురకలు విలేకరి ఎండపల్లి ఏప్రిల్ 11 :** సామాజిక సంస్కర్త, విప్లవకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతిని పురస్కరించుకొని శనివారం ఎండపల్లి మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో మహనీయుల జయంతోత్సవ కమిటీ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలురు నాయకులు జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా జయంతోత్సవ కమిటీ చైర్మన్ చెన్న కుమార స్వామి మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే (1827--1890) భారతదేశ చరిత్ర లో సామాజిక సంస్కర్త, విప్లవకారుడు మరియు గొప్ప ఆలోచనాపరుడనీ అన్నారు.వెనుకబడిన వర్గాల, దళితుల మరియు మహిళల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం చరిత్ర లో చిర స్థాయి గా నిలుస్తుందనీ విద్య ద్వారానే అజ్ఞానం, పేదరికం తొలగిపోతాయని ఆయన బలంగా నమ్మారు. 1848లో పూణేలో మహిళల కోసం మొదటి పాఠశాలను ప్రారంభించారు. తన భార్య సావిత్రీబాయికి స్వయంగా చదువు నేర్పి, ఆమెను దేశంలోనే మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్దారు. వారిద్దరూ కలిసి అట్టడుగు వర్గాల విద్యాభివృద్ధికి కృషి చేశారు. కుల వివక్షకు వ్యతిరేకంగా, సమానత్వం కోసం పూలే "సత్యశోధక సమాజ్" (సత్యాన్ని అన్వేషించే మండలి)ను స్థాపించారు. మూఢనమ్మకాలను వీడి, ప్రతి ఒక్కరూ ఆత్మగౌరవంతో జీవించాలని సూచించారు.సామాజిక చైతన్యం: అస్పృశ్యత నివారణకు ఆయన ఎంతో కృషి చేశారు. తన ఇంట్లోని నీటి కుళాయిని అప్పట్లోనే దళితుల కోసం తెరిచి ఉంచి ఆదర్శంగా నిలిచారు. సమాజానికి ఆయన చేసిన నిరుపమాన సేవలకు గుర్తింపుగా 1888లో విఠల్‌రావు కృష్ణాజీ వందేకర్ ఆయనకు "మహాత్మ" అనే బిరుదును ప్రదానం చేశారు.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పూలేను తన "గురువు"గా భావించేవారు. నేటి ఆధునిక భారత సమాజంలో ఉన్న విద్యావకాశాలు, సామాజిక చైతన్యానికి పూలే వేసిన పునాదులే కారణం అని అన్నారు.. పూలే సేవలు నేటి యువతరానికి స్ఫూర్తి అని వారికి సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ యువజన కార్యదర్శి ఎలుక రాజు బీసీసెల్ మండల అధ్యక్షులు పోలోజు శ్రీనివాస్ విశ్వబ్రాహ్మణ మండల అధ్యక్షులు చీపెల్లి శంకరయ్య సర్పంచ్ మారం సునీత జలంధర్ రెడ్డి కందికట్ల అమృత రాజేష్ నస్పూరి మల్లేష్ కమిటీ సభ్యులు మంతెన లక్ష్మణ్ దేవి రవీందర్ రెడ్డి మల్ల తిరుపతి వడ్కాపురం రవి గౌరీ చిరంజీవి దొనకొండ శంకర్ పాక రవీందర్ దుటా శ్రీనివాస్ బెంబడి నరేష్ అరెల్లి మహేష్ కుమారస్వామి శ్రీనివాస్ తిరుపతి రాజన్న సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల మైనార్టీ గురుకులంలో మహాత్మ జ్యోతిబా పూలే దినోత్సవ వేడుకలు



**చురకలు విలేకరి కోరుట్ల ఏప్రిల్ 11 :** కోరుట్ల మైనారిటీ గురుకుల పాఠశాలలో శనివారం మహాత్మా జ్యోతిబా పూలే దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు.వేడుకలలో భాగంగా పాఠశాల ప్రిన్సిపల్ జె. రాములు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబా పూలే భారత సమాజానికి చేసిన సేవలు అపారమని ఆయన ఆలోచనలు సమాజంలో గొప్ప మార్పుకు దారి తీసినవని పేర్కొన్నారు సాంఘిక సంస్కరణలు విద్యా విస్తరణ అణగారిన వర్గాల అభివృద్ధి కోసం పూలే చేసిన అవిశ్రాంత కృషిని ఈ సందర్భంగా గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు మొహియుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా దినేష్ ప్రమాణ స్వీకారం

## -శుభాకాంక్షలు తెలిపిన అడువాల జ్యోతి లక్ష్మణ్

**చురకలు విలేఖరి,జగిత్యాల,ఏప్రిల్ 11 :** జగిత్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన సంగనభట్ల దినేష్‌కు జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ హృదయపూర్వక శుభా కాంక్షలు తెలిపారు.జగిత్యాల పట్టణం లోని సుమంగళి గార్డెన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో వారు పాల్గొని దినేష్‌ను అభినందించారు.ఈ సందర్భంగా అడువాల జ్యోతి మాట్లాడుతూ..దినేష్



నాయకత్వంలో జిల్లాలో గ్రంథాలయ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుం దని విశ్వాసం వ్యక్తం చేశారు. గ్రంథాలయాలు సమాజానికి జ్ఞాన నిలయాలుగా నిలవాలని ,విద్యార్థులు, యువతకు అవ సరమైన అన్ని సౌకర్యాలను అందుబాటులోకి తీసుకు రావాలని సూచించారు .ముఖ్యంగా ఆధునిక సాంకేతి కతను విని యోగిస్తూ డిజిటల్ లైబ్రరీలు, ఈ-రిసోర్సులు ఏర్పాటు చేయాలని, గ్రామీణ ప్రాంతాల్లో కూడా గ్రంథాల యాల అభివృద్ధి కి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువత కోసం ప్రత్యేక పుస్తకాలు, మార్గదర్శక సదస్సులు ఏర్పాటు చేస్తూ,వినూత్న కార్యక్రమాలతో జగి త్యాల జిల్లాను రాష్ట్రానికే ఆదర్శం గా నిలపాలని ఆమె కోరాడు.ఈ కార్యక్ర మంలో పాల్గొన్న షెడ్యూల్ కులాల అభివృద్ధి,గిరిజన సంక్షేమం, వికలాంగు ల, సీనియర్ సిటిజన్స్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్, జగిత్యాల శాసనసభ్యుల సంజయ్ కుమార్, జగిత్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గాజంగి నందయ్య ,కోరుట్ల శాసనసభ ఇంచార్జ్ కాంగ్రెస్ జువ్వాడ నరసింహా రావు,మరియు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సమతుల్య ఆహారంతో సర్వరోగ నివారణ

**చురకలు ప్రతినిధి కోరుట్ల ఏప్రిల్ 11 :** సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారా అనేక రోగాలను నివారించ వచ్చని కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమలవసంత గంగాధర్ పేర్కొన్నారు మహిళలు గర్భిణీలు కిశోర బాలికలు చిన్నారులకు పోషకాలు సమృద్ధిగా ఉన్న ఆహారం అందిస్తేనే భవిష్యత్తులో ఆరోగ్య సమస్యలు దరిచేరవని తెలిపారు. శనివారం కోరుట్ల పట్టణం 14వ వార్డు భీముని దుబ్బ అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన పోషణ పకోడా కార్యక్ర మంలో ఆమె పాల్గొని అవగాహన కల్పించారు ఈ సందర్భంగా పాలిచ్చే తల్లులకు శిశువుల పోషణ సంపూర్ణ ఆరోగ్య సంరక్షణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు పోషకాహారం ప్రాముఖ్యతను ప్రజలకు క్షేత్రస్థాయిలో చైతన్యం కల్పిస్తున్నామని తెలిపారు అంగన్వాడి కేంద్రాల్లో పిల్లల బరువును క్రమం తప్పకుండా పరిశీలించి ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేస్తూ సప్లిమెంటరీ పోషకాహారం అందిస్తున్నట్లు చెప్పారు కిశోర బాలికలకు రక్తహీనత పరీక్షలు నిర్వహిస్తూ గర్భిణీలు బాలింతలు, బాలికలు తీసుకోవాల్సిన పోషకా హారంపై అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో 14వ



వార్డు కౌన్సిలర్ రేంజర్ల కళ్యాణి ఐసీడీ ఎస్ సీడీపీఓ కే. మణెమ్మ సూపర్వైజర్ ఏ. భారతి అంగన్వాడి టీచర్ రేంజర్ల రాజమణి ఆర్‌పి బి. లక్ష్మి ఆశా జ్యోతి ఆయమ్మ పి. కవితతో పాటు మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

### భార్యను కాపురానికి పంపడం లేదని...

# అత్తను విద్యుత్ షాక్‌తో హతమార్చేందుకు అల్లుడి యత్నం

## -నిందితుడి అరెస్ట్, రిమాండ్‌కు తరలింపు


**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఏప్రిల్ 11 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం జగదేవుపేటకు చెందిన గాగిరెడ్డి మల్లారెడ్డికి 25 సంవత్సరాల క్రితం అదే గ్రామానికి చెందిన పద్మ తో వివాహం జరుగగా వారికి ఇద్దరు పిల్లల సంతానం. గత కొన్ని సంవత్సరాలుగా భార్య భర్తల మధ్య గొడవలు జరుగు తుండగా భర్త పెట్టే హింసను భరించలేక తన పిల్లలను తీసుకొని తన తల్లి గడ్డం రాజవ్వ ఇంటికి వెళ్ళగా,



అక్కడ కూడా మల్లారెడ్డి ఆమెను చంపుతానని బెదిరించగా,ఆమె భయపడి రెండు నెలల క్రితం గొల్లపల్లి లోని మేనమామ ఇంటి వద్ద ఉంటుంది. తన అత్త గడ్డం రాజవ్వ తన భార్యను కాపురా నికి రాకుండా చేస్తుందనే అక్కసుతో అత్తను చంపితే భార్య తిరిగి ఇంటికి వస్తదనే నెపంతో ఎలాగైనా అత్త రాజవ్వ ను చంపాలనే ఉద్దేశంతో ఏప్రిల్ 10 శుక్రవారం రాత్రి అందరూ పడుకున్న సమయంలోరాజవ్వ నివాసం ఉంటున్నఇంటిగుమ్మం ముందు రెండు ఇనుప రాడ్లకు కరెంట్ వైర్ పెట్టి, అట్టి వైర్ ను కరెంట్ పోల్ కి కనెక్షన్ ఇచ్చి తలుపులు తీయగానే కాలు తగిలితే చనిపోయే విధంగా పథకం వేశాడు. శనివారం ఉదయం నాలుగు గంటలకు తలుపులు తీసి రాజవ్వ కాలుకు కరెంట్ షాక్ తగిలినట్టు కాగా,వెంటనే చుట్టూ పక్కల వారిని పిలిపించి జరిగిన విషయం తెలిపి అల్లుడు మల్లారెడ్డి పై పోలీసులకు ఫిర్యాదు చేయగా అతనిపై కేసునమోదుచేసి,దర్యాప్తులో భాగంగా అతడిని అరెస్ట్ చేసి, గౌరవ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా, నిందితుడిని రిమాండ్ కు తరలించటం జరిగిందని వెల్గటూర్ ఎస్సై పి ఉదయ్ కుమార్ తెలిపారు.

# నర్సింగ్ ఆఫీసర్ ఫలితాలు విడుదల

**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 11 :** జగిత్యాల జిల్లా నేరేళ్ల కేంద్రానికి చెందిన ఎంఎల్హెచ్పీ లు ఇటీవలే విడుదలైనా నర్సింగ్ ఆఫీసర్ ఫలితాల్లో సత్తా చాటారు. జోన్ 2 బీసీ-సీ కేటగిరీ లో జగిత్యాల జిల్లాకి చెందిన శ్యామ్ బాబు-ఎలిజబెత్ రాణి దంప తుల పెద్ద కుమార్తె చీలిహరిణి రాష్ట్ర స్థాయిలో 278ర్యాంక్ సాదించింది.



ప్రస్తుతం జైన(పీహెచ్‌సీ నేరేళ్ల)లో విధు లు నిర్వహిస్తుండగా,గాంధీ కళాశాలలో బీఎస్సీ నర్సింగ్ పూర్తి చేసింది.రంగ



సాగర్ గ్రామానికీ చెంధిన బతుల శ్రుతి (ర్యాంక్ 449)ప్రస్థుతం దోనూరులో విధులు నిర్వాహిస్తు బీసీ-బీలో 2వ



ర్యాంక్ సాదించింది.వేణుగుమట్ల గ్రామా నికీ చెందింది అనగందుల నరేష్ (905 వ ర్యాంకు)బీసీ-బీలో 6వర్యాంక్, ప్రస్తు తం బుగ్గరంలో విధులు నిర్వహి స్తుండ గా,వీళ్లు ఒకే పీహెచ్‌సీకి చెందిన వారు.

## అంగన్వాడీలో పోషన్ పక్వాడ



**చురకలు విలేకరి,మల్లాపూర్, ఏప్రిల్ 11 :** మండలంలోని రత్నాపూర్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో పోషన్ పక్వాడ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ మేరకు సంరక్షణ కమిటీ నిర్వహించి పిల్లల పెంపకంలో నానమ్మ, అమ్మమ్మ, తాతయ్యల పాత్ర ఎంతో కీలకమని, ఆటలు ఆడడం, పాటలు పాడి వినిపించడం వల్ల పిల్లలు మంచి అలవాట్లతోపెరిగి ప్రయోజకులు అవుతారన్నారు. అలాగే ఆహార పదార్థాలు సాంప్రదాయ వంటల గురించి చిన్నారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోండ రాజేందర్, అంగన్వాడీ టీచర్లు శరణ్య, శశికళ, ఎఎన్ఎం భాగ్య, ఆశకార్యకర్త, విజయ, లావణ్య, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## కన్న తల్లిని చంపిన తనయుడు

**చురకలు విలేకరి,మల్లాపూర్, ఏప్రిల్ 11 :** మల్లాపూర్ మండలంలో కన్న తల్లిని కర్కశంగా చంపిన తనయుడి సంఘటన శనివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మండల కేంద్రంలో నివాసం ఉంటున్న కుదుదుల వెంకు(90) వృద్ధురాలికి ఒక కుమారుడు నంబయ్య, కూతురు ఓదక్కలున్నారు. కొడుకు నంబయ్య తరచు బార్య కుదుదుల లక్ష్మితో శనివారం గోడవ పడుతుండగా కోడలును ఎందుకు కొడుతున్నావని మందలించినందుకు తల్లిపై కొడుకు నంబయ్య విచక్షణా రహితంగా దాడి చేయడంతో మృతి చెందింది. సంఘటన స్థలాన్ని రెవెన్యూ ఇన్స్పెక్టర్ అశోక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అనిల్ వివరించారు.

## నిరుపేద యువతి వివాహానికి అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చేయూత



**చురకలు విలేకరి,మెట్‌పల్లి,ఏప్రిల్ 11 :** మండలంలోని మేడిపల్లి గ్రామానికి చెందిన నిరుపేద యువతి బిచ్చల అంకిత వివాహానికి అమ్మ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తమ వంతు సాయం అందించి పెద్ద మనసు చాటుకున్నారు. తండ్రిని కోల్పోయి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న అంకిత వివాహం నిశ్చయమైనట్లు స్థానికులు ట్రస్ట్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ట్రస్ట్ సభ్యులు, పెళ్లి వేడుక కోసం 120 మందికి సరిపడా బియ్యం, నిత్యావసర వస్తువులతో పాటు పెళ్లి కుమార్తెకు పట్టుచీరను అందజేశారు. ?ఈ కార్యక్రమంలో అమ్మ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు పుల్ల శ్రీనివాస్ గౌడ్, సభ్యులు శ్రీగద్దె రత్నాకర్, తారి రాజశేఖర్, చాకలి శంకర్, తరి లింగం, కుడిక్యాల సతీష్ లతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు. ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తున్న ట్రస్ట్ సభ్యులను గ్రామస్థులు ఈ సందర్భంగా అభినందించారు.

## బాధితుడిని పరామర్శించిన మాజీ మంత్రి

**చురకలు విలేకరి, గొల్లపల్లి, ఏప్రిల్ 11 :** జగిత్యాల ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న గొల్లపల్లి మండలం చందోళి గ్రామ మాజీ సర్పంచ్ అలిశెట్టి రవింధర్ కుమారున్ని మాజీ



మంత్రి కొప్పుల ఈశ్వర్ శనివారం పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వారి వెంట మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# డంపింగ్ యార్డ్ సమస్య..స్థానిక నాయకత్వ లోపమే..

**-సామాజికవేత్త సబ్బని వెంకట్**




చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఏప్రిల్ 11 : హుజురాబాద్ లో డంపింగ్ యార్డ్ సమస్య స్థానిక నాయకత్వ లోపం వచ్చిందని.. ఇప్పటికైనా అన్ని పార్టీలు అందరూ నేతలు రాజకీయాలకు కచ్చితంగా ఒకటి కావాలని సామాజికవేత్త సబ్బని వెంకట్ అన్నారు. డంపింగ్ యార్డ్ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ స్థానిక పట్టణంలోని అంబేద్కర్ కూడలి వద్ద జేఏసీ నిర్వహిస్తున్న దీక్షలో భాగంగా వెంకట్..24 గంటల దీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అనవసర మైన అంశాల్ని లేవనెత్తుతున్నారని, పోలీసు కమిషనర్ పై,ఎన్టిపిసి బూడిద తరలింపుపై ఆరోపణలు చేశారు కానీ..డంపింగ్ యార్డ్ పై ఆలస్యంగా ఎందుకు స్పందించారని ప్రశ్నించారు. సీఎంను రెచ్చగొట్టే విధంగా మాట్లాడడం వల్ల సమస్య పరిష్కారం కాదన్నారు. కొందరు డంపింగ్ యార్డ్ ఉద్యమాన్ని తమ స్వలాభం కోసం వాడుకున్నట్టుగా తెలుస్తోందని విమర్శించారు.తాను ఇప్పటికే వేం నరేందర్ రెడ్డిని కలిశానని ,కానీ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి,కాంగ్రెస్ నేత వొడితల ప్రణవ్ ముఖ్యమంత్రిని నేరుగా ఎందుకు కలవడం లేదని, కలెక్టర్ను అధికారులకు వినతి పత్రాలు ఇస్తే సమస్య పరిష్కారం అవుతుందా? అని ప్రశ్నించారు. 2024లో మున్సిపాలిటీలో బిఆర్ఎస్ ప్రాతినిధ్యం ఉందని,అప్పుడు ఎందుకు స్పందించలేదని అన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి,కాంగ్రెస్ నేత ప్రణవ్, తాను ఒకే వేదిక మీద కూర్చుంటే సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు.ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి..మంత్రి పొన్నంతో,ఎంపీ బండి సంజయ్‌తో సఖ్యత లేదని..ఇక్కడ కౌశిక్ రెడ్డి ఒక పార్టీ అయితే.. బండి వేరే పార్టీలో ఉన్నారని..అధికారంలో వేరే పార్టీ ఉండటానసమన్వయం కొరవడిందని అన్నారు. హైదరాబాదులో ఉన్నప్పటికీ అన్ని సమస్యలు తనకు తెలుస్తున్నా యని, స్థానిక సమస్యలపై చిత్తశుద్ధి అవగాహన ఉన్నాయని గుర్తు చేశారు. హుజురాబాద్ మీదుగా హైవే రోడ్డు నిర్మిస్తే బాగుండేదని..బైపాస్ నిర్మించడం వల్ల హుజురాబాద్ ప్రాధాన్యత దెబ్బతిందని,దీనిపై కూడా తాను గతంలోనే మాట్లాడానని గుర్తు చేశారు. డంపింగ్ యార్డ్ నిర్మాణం అయితే.. ప్రజలు ఇబ్బందులు పడతారని.. ప్రభుత్వం స్పందించి వెంటనే దీన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిరిసపల్లి సర్పంచ్ పోల్నాని రామారావు, మండది పల్లి మాజీ సర్పంచ్ ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి

**-జయంతి వేడుకల్లో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**



చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 11 : భారతదేశ అగ్రశ్రేణి సంఘసంస్కర్త, సామాజిక తత్వవేత్త , తరతరాలకు మార్గదర్శిగా నిలిచిన మహనీయులు మహాత్మ జ్యోతిరావు పూలే అని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి కొనియాడారు.బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా శాఖ ఆధ్వర్యంలో, కరీంనగర్‌లోని కోతిరాంపూర్ లోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద వారి పూల మాలలు వేసి జయంతి వేడుకలను నిర్వహించారు.ఈ వేడుకల కు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ సామాజిక అసమానతలు తొలగించి, దీన జనుల జీవితాలలో వెలుగి నింపిన గొప్ప సంఘసంస్కర్త జ్యోతిరావుపూలే అని తెలిపారు. ముఖ్యంగా కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడు,స్త్రీలు చదువు కోవాల్సిందేనని పట్టు పట్టి ప్రత్యేక స్కూల్ ఏర్పాటుచేసిన గొప్ప నేత మహాత్మ జ్యోతిరావు పూలే అన్నారు. బడుగు బలహీన పీడిత వర్గాలకు ఎల్లప్పుడూ అండగా నిలిచి చరిత్రలో నిలిచిపోయిన పోరాటయోధుడు మహాత్మ జ్యోతిరావు పూలే అన్నారు, ప్రధానంగా మహాత్మా జ్యోతిరామహాత్మా భౌతికంగా ప్రపంచాన్ని వదిలి 136 ఏళ్లయినా బడుగుల మేలు కోసం పూలే పడిన ఆరాటం ఇప్పటికీ స్ఫూర్తిని పంచుతుందన్నారు.మహాత్మ జ్యోతిరావు పూలే గొప్ప సంఘసంస్కర్తే కాదు నైతిక స్థైర్యం,నిరంతర సత్యాన్వేషణ,సామాజిక శ్రేయస్సు పట్ల అచంచలమైన అంకిత భావానికి ఆయన జీవితంనిలువు టద్దంలా నిలుస్తుందన్నారు.దేశానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీ యమన్నారు.ఆ మహనీయుడి జయంతి సందర్భంగా పూలే సేవలను దేశం స్మరించుకుంటుందన్నారు.ఆ మహనీ యుని జయంతి సందర్భంగా బిజెపి జిల్లా శాఖ పక్షాన మహాత్మ జ్యోతిరావు పూలే కు ఘన నివాళులు అర్పిస్తున్నట్లు ఆయన చెప్పారు. పూలే అడుగుజాడల్లో , ఆయన చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని ముందు కొనసాగాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో కరీంనగర్ మేయర్ కోలగాని శ్రీనివాస్ ,డిప్యూటీ మేయర్ సునీల్‌రావు బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శిలు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్,మాడ వెంకట్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు సాయిని మల్లేశం,ఓబిసి మోర్చ జిల్లా అధ్యక్షులు దులం కళ్యాణ్ కార్పొరేటర్లు బోయినపల్లి ప్రవీణ్ రావు ,ఎన్నాశీ ప్రకాష్,బండ రమణ రెడ్డి, మాసం గణేష్,ఏపీపీ చంద్ర,సొగాని కొమురయ్య,కర్రే అనిల్,చొప్పరి జయశ్రీ ,దేశి శిల్పా, తాటి ప్రభావతి, పెద్దపల్లి శ్రీలేఖ, నాంపల్లి శ్రీనివాస్, పొన్నం మొండయ్యా, జోన్ కన్వీనర్ లు తణుకు సాయిక్కష్ణా,జాడి బాల్ రెడ్డి,పాదం శివరాజ్,అవుదుర్తి శ్రీనివాస్,ఆకుల రాజేందర్,గుజ్జ శ్రీనివాస్,అడి చేర్ల రాజు ,పెద్దపల్లి జితేందర్,గుంజేటి శివ కుమార్,వెంకట రమణ,బల్బీర్ సింగ్ ,కచ్చాకాయల రాజు పాల్గొన్నారు.

# సింగాపురంలో అలరించిన విఎస్ ఆర్ డిగ్రీ కళాశాల కల్చరల్ ఫెస్ట్

**-కట్టిపడేసిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు**






చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఏప్రిల్ 11 : హుజురాబాద్ మండలం సింగాపురం గ్రామంలోని విఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో శనివారం కల్చరల్ ఫెస్ట్ వార్షికోత్సవాలు విద్యార్థులను అలరించాయి.విద్యార్థులు ఆటపాటలతో అలరించారు.ఉత్తమ ప్రదర్శనలు ఇచ్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఇలాంటి కార్యక్రమాల నిర్వహణ ద్వారా విద్యార్థులలో ఒత్తిడిని తగ్గించడం,ప్రతిభను,ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం,స్నేహభావాన్ని ప్రోత్సహించడానికి ఉపయోగపడు తుందని ప్రిన్సిపాల్ అజయ్ కుమార్ అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సమాజ స్ఫూర్తిని, పోటీ తత్వాన్ని, నైపుణ్యాలను మెరుగుపరి స్తాయని తద్వారా ప్రతిభ కలిగిన విద్యార్థులు విద్యలో, క్రీడలలో, ఉద్యోగ రంగంలో సృజనాత్మకంగా, సమర్థవంతంగా ఉండగలుగుతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గొల్లపల్లి మాజీ సర్పంచ్ కన్నుమూత



చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 11 : ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామ మాజీ సర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మర్రి వెంకట్ రెడ్డి అనారోగ్యంతో కన్నుముశారు. వెంకట్ రెడ్డి గొల్లపల్లి ఇంచార్జి సర్పంచ్ గా 25-3-1989 వ సంవత్సరం నుండి 13-8-2001వ సంవత్సరం వరకు పదవిలో కొనసాగారు.ఇటీవల ఊపిరి తిత్తుల వ్యాధి బారిన పడిన వెంకట్ రెడ్డి హైదరాబాద్ లో చికిత్స తీసుకున్నారు. వెంకట్ రెడ్డి ఇంచార్జి సర్పంచ్ గా గ్రామానికి విశిష్ట సేవలు అందించారని తిమ్మాపూర్ సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ బుగ్గ కృష్ణ మూర్తి శర్మ, గొల్లపల్లి సర్పంచ్ కొండ రమేష్ గౌడ్, బి ఆర్ ఎస్ గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు కొండ అంజనేయులు గౌడ్,మాజీ సర్పంచ్ పెంజర్ల శ్రీనివాస్ యాదవ్,కాంగ్రెస్ నాయకులు గుర్రాల రాజిరెడ్డి,మాజీ ఉపసర్పంచ్ పాశం దేవారెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

# నిర్మల్‌లో ఘనంగా 'వారసత్వ సంబురాలు'

**-ముఖ్య అతిథిగా హాజరైన రిటైర్డ్ ఐఎఎస్ అధికారి పార్థసారథి**



చురకలు ప్రతినిధి,నిర్మల్,ఏప్రిల్ 11 : నిర్మల్ పట్టణంలోని సిటీ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్‌లో శనివారం 'వారసత్వ సంబురాలు' కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రిటైర్డ్ ఐఎఎస్ అధికారి, మాజీ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా చరిత్ర, వైద్య వృత్తి, సంస్కృతి, సాంప్రదాయాలపై జిల్లా రచయితలు రచించిన పలు పుస్తకాలను ఈ సందర్భంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పార్థసారథి మాట్లాడుతూ,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.జిల్లాలో రచయితలు విశేషంగా సాహిత్య సృష్టి చేస్తున్నారని, ముఖ్యంగా మహిళా రచయితలు ముందుకు రావడం గర్వకారణమని పేర్కొన్నారు.అనంతరం వైద్యులను శాలువాలతో సన్మానించి,జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రత్నకళ్యాణి, జిల్లా వైద్యులు, కార్యక్రమ నిర్వాహకులు,తదితరులు పాల్గొన్నారు.

# బాటసారుల దాహార్తి తీర్చడం మహా పుణ్యం




చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఏప్రిల్ 11 : బాటసారుల దాహార్తి తీర్చడం మహా పుణ్యం అని కమాన్ పూర్ ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు,కమాన్‌పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ గుండారం సర్పంచ్ జంగిలిపోచాలు అన్నారు.శనివారం రోజున పెద్దపల్లి-మంథని ప్రధాన రహదారి కమాన్‌పూర్ క్రాస్ రోడ్డు (గుండారం) వద్ద తాజ్ ఉ ఫ్రెండ్స్ యజమానులు కామెర శంకర్, జబ్బార్ ఖాన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవిలో బాటసారుల దాహార్తి కొరకు చలివేంద్రం ఏర్పాటు చేయడం హర్షనీయ మని పేర్కొన్నారు.దూర ప్రాంతాల నుండి వచ్చే వారికి దప్పిక సమయంలో ఇది ఎంతో ఉపయోగకరంగా మారుతుందని అన్నారు. ప్రధాన రహదారిపై పెట్టడం వల్ల బాటసారులకు ఎంతో ఉపయోగకరంగా మారుతుంది అని స్పష్టం చేశారు. అలాగే ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టి గుర్తింపు పొందాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గుండారం ఉపసర్పంచ్ అంబిరి రాజేందర్, వార్డు సభ్యులు బొడ్డు రవి, దామెర దేవయ్య, మాజీ సర్పంచ్ పిడుగు నరసయ్య, సింగరేణి సంస్థ ఫిట్ సెక్రటరీ గోపాల భూమయ్య, చల్లగొండ సంతోష్, గద్దం శ్రీనివాస్, బొజ్జ సతీష్, గొల్లపల్లి చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులు తమ హక్కుల కోసం సంఘటితం కావాలి

**-చారువాక వృద్ధుల ఫౌండేషన్ రాష్ట్ర చైర్మన్ డప్పుల అశోక్**

**-వృద్ధుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉచ్చిడి రాజిరెడ్డి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 11 :** వృద్ధులు తమ హక్కుల సాధనకోసం సంఘటితం కావాలని చారువాక వృద్ధుల ఫౌండేషన్ రాష్ట్ర చైర్మన్ డప్పుల అశోక్ వృద్ధుల సంక్షేమ సంఘం రాష్ట్రఅధ్యక్షులు ఉచ్చిడి రాజిరెడ్డి లు అన్నారు. ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపురం గ్రామంలో సీనియర్ సిటిజన్ సంక్షేమ సంఘం సమావేశం పెద్దమ్మగుడి వద్ద శనివారం ఆ సంఘం అధ్యక్షులు కొంపెల్లి నరసయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న చారువాక వృద్ధుల ఫౌండేషన్ చైర్మన్ డప్పుల అశోక్ వృద్ధుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉచ్చిడి రాజిరెడ్డిలు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో తారతమ్యాలు,మారుతున్న సామాజిక పరిస్థితులు,ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నమై విభక్త కుటుంబాలు పెరగడం,పిల్లలు ఉద్యోగాల కోసం విదేశాలకు/దూర ప్రాంతాలకు వలస వెళ్లడం,వృద్ధుల సంరక్షణకు సమయం లేకపోవడం వంటి కారణాల వల్ల భారతదేశంలో వృద్ధాశ్రమాలు వేగంగా పెరుగుతున్నాయన్నారు ఒంటరితనం, ఆర్థిక ఇబ్బందులు,వృద్ధాప్యంలో అవసరమైన వైద్య సహాయం కోసం కూడా చాలామంది సీనియర్ సిటిజన్ సంక్షేమ సంఘాలను ఆశ్రయిస్తున్నార న్నారు. ఈ సమావేశంలో జగిత్యాల జిల్లా అధ్యక్షులు చీటీ విద్యాసాగర్ చందుర్తి మండల అధ్యక్షులు సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి రుద్రంగి మండల అధ్యక్షులు అల్లూరి రాజిరెడ్డి ఈ సమావేశంలో ఇద్దరు సీనియర్ సిటిజన్లు అయినా మారెల్లి రాజమౌళి కుక్కల రాములును సీని యర్ సిటిజన్స్ సంక్షేమ సంఘం తరపున శాలువలతో సన్మానించారు. వెంకటాపురం సీనియర్ సిటిజన్ అధ్య క్షులుగా కొంపెల్లి నరసయ్య ఉపాధ్య క్షులుగా మామిళ్ల లక్ష్మి కార్యదర్శిగా మునిగే చంద్రయ్య సంయుక్త కార్యదర్శిగా ఎల్లయ్య కోశాధికారిగా పొన్నాల రాజిరెడ్డి కార్యవర్గ సభ్యులుగా దుండిగాల నరసయ్య ముదిరాజ్ పొన్నం లింగయ్యాగౌడ్ వడ్నాల ఎల్లయ్య గోట్టె దేవయ్యలను ఎన్నుకున్నారు. నన్ను ప్రేమ ఉంది వృద్ధులు సభ్యత్వాన్ని స్వీకరించారని తెలిపారు.సమావేశం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# దోపిడీకి గురైన ఎస్‌బిఐ ఏటిఎం మిషన్ ఆచూకీ లభ్యం

**-అక్కపల్లి బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయం సమీపంలో కనుగొన్న పోలీసులు**

**-మిషన్ బద్దలు కొట్టి డబ్బులు దోచుకు వెళ్లిన దోపిడీ దొంగలు**

**-దొంగలను పట్టుకొనే పనిలో పోలీస్ బృందాలు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 11 :**

ఎల్లారెడ్డి పేట మండల కేంద్రంలోని దుర్గమ్మ ఆలయం సమీపంలోని ఎస్ బి ఐ ఏ టి ఎం లోని ఎటిఎం మిషన్ ను ఎత్తుకెళ్లిన దొంగలు ఇదే మండలంలోని అక్కపల్లి బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయ సమీపంలో ఏటిఎం మిషన్‌ను వదిలేసి పోయారు.ఏటిఎం మిషన్‌ను బద్దలు కొట్టి డబ్బులు దోచుకొని దొంగలు పారిపోయారు.ఏటిఎం మిషన్‌ను దొంగలు ఎత్తుకెళ్లిన ఘటనపై పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేసి పోలీస్ బృందాలచే గాలింపుచర్యలు చేపట్టగా అక్కపల్లి గ్రామ శివారులోని బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయ పరిసరాలలో పగుల గొట్ట బడి వున్న ఎస్‌బిఐ ఏటిఎం మిషన్‌ను కనుగొన్నారు.ఏటిఎం మిషన్ లభ్యంపై పోలీస్ఉన్నతాధికారులకు సమాచారము అందడంతో జిల్లా ఎస్‌పి మహేష్ బి గీతే,డిఎస్‌పి నాగేంద్ర చారి,సి ఐ వెంకటేష్,చందుర్తి ఎస్సై వెంకటేశ్వర్లు ఎస్ ఐ రాహుల్ రెడ్డిలు చేరుకొని ఏ టిఎం మిషన్‌ను పరిశీలించారు. దొంగలు ఎత్తుకెళ్లిన ఏటిఎం మిషన్‌ను పగుల గొట్టి అందులో ఉన్న లక్షల రూపాయలు తీసుకొని పారిపోయారని పోలీసులు గుర్తించారు.బొలెరో వాహనంలో వచ్చిన దొంగలు పకడ్బందీగా ఏటిఎంలో చొరబడి ఏకంగా ఏటిఎం మిషన్‌ను ఎత్తుకు వెళ్ళి మారుమూల గ్రామం అయిన అక్కపల్లి బుగ్గ రామలింగేశ్వర ఆలయం ప్రాంతం లో నిర్మానుష్య ప్రదేశంలో ఏ టి ఎం మిషన్‌ను పగుల కొట్టి డబ్బులతో పారిపోయిన దోపిడి దొంగల ఆచూకీ కి పోలీసులు ముమ్మరంగా ప్రయత్నిస్తు న్నారు.కూత వేటులో ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్కు సమీపంలో ఉన్న ఏటీఎంలో దొంగలు చొరబడి ఎదేచ్ఛగా దోసుకుపోయారనే చర్చ జరుగుతుంది. సిరిసిల్ల వైపు అక్క పెల్లి కొనరావు పేట మండలం శివంగలపల్లె రోడ్ల వెంబడి ఉన్న సీసీ కెమెరా ఫుటేజ్‌లను పోలీసులు స్వాధీన పరుచుకొని జిల్లా వ్యాప్తంగా పోలీసులు పరిశీలిస్తున్నారు.



# ఇది పేదల ప్రభుత్వం సొంతింటి కలను నెరవేర్చుతున్నాం

**-సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 11 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభో త్సవాన్ని మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎస్కే సాబేర బేగంతో కలిసి సిరిసిల్ల నియోజకవర్గం ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని సొంతింటి కలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ద్వారా నెరవేరుస్తున్నామని అన్నారు ఈ మండలానికి 151 ఇండ్లను ఇందిరమ్మ పథకం ద్వారా ఇచ్చామన్నారు ఇప్పటికే ఈ మండలానికి 642 మంజూరు చేయగా వాటిలో రద్దయిన ఇండ్ల స్థానంలో మళ్లీ ఇచ్చామన్నారు మే నెలలో రెండవ విడతలో ప్రతి పేదవాడి సొంతింటికలలను నెరవేరుస్తామని అన్నారు.జి రాంజీ ఉపాధి హామీ నిధుల ద్వారా సిసి రోడ్లకు రెండు కోట్ల రూపాయలను మంజూరు చేసామన్నారు ఈ మండలానికి 14 మహిళా శక్తి భవనాలను మంజూరు చేశామన్నారు అంగన్వాడి భవనాలు కూడా నిర్మాణాలు పూర్తికావస్తున్నాయని ప్రారంభోత్సవాల కు సిద్ధంగా ఉన్నాయన్నారు ప్రతి ఊరికి హెల్త్ సబ్ సెంటర్ ఉండే విధంగా ప్రయత్నం చేస్తున్నామని అన్నారు ఇప్పటికే పనులు పూర్తయిన భవనాలు త్వరలోనే ప్రారంభోత్సవాలకు సిద్ధంగా ఉన్నాయన్నారు ప్రభుత్వం ఒక వైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధి పనులను శరవేగంతో కొనసాగిస్తున్నామని తెలిపారు కేకే మహేందర్ రెడ్డి ఇంటి యజమానులకు నూతన వస్త్రాలను అందించారు ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రామ్‌రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి నాయకులు,చెన్ని బాబుషేక్‌గౌస్ మండే శ్రీనివాస్ మధు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 11 :** కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో ఈనెల 14న నిర్వహించే అంబేద్కర్ జయంతి ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను కలెక్టర్ చిత్ర మిశ్రా..చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,నగర మేయర్ శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు,చైర్మన్ కోమటీ రెడ్డి నరేందర్ రెడ్డి, అల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి,వివిధ సంఘాల నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలొ అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ సభాధ్యక్షులు ఎలుక ఆంజనేయులు,కార్యనిర్వాహక అధ్యక్షులు సుద్దాల లక్ష్మణ్,కాడే శంకర్,దామెర సత్యం,బోలుమల్ల సదానందం,ఈసరి రవికిరణ్,గంటల రేణుక,కొంద్రా స్వరూప, గోసికి అజయ్, గజ్జల ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

## శతాధిక గ్రంథకర్త మలయశ్రీకి కన్నీటి వీడ్కోలు



**చురకలు విలేఖరి,కరీంనగర్,ఏప్రిల్ 11 :** సుప్రసిద్ధ హేతువాద కవి, రచయిత,నాస్తికుడు,భౌతికవాది ద్వైమాసిక పత్రిక సంపాదకుడు డా.మలయశ్రీకి కవులు కళాకారులు రచయితలు సామాజికోద్యమకారులు శనివారం అశ్రు నయనాల మధ్యన అంతిమ వీడ్కోలు పలికారు. తీవ్రమైన అనారోగ్యం కారణంగా మలయశ్రీ శుక్రవారం కరీంనగర్‌లోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందారు. అదే రోజు రాత్రి తన స్వగృహంలో తుదిశ్వాస విడిచారు.మలయశ్రీ అనేక ప్రక్రియల్లో రచనలు చేశారు.ఈయన రాసిన శాంతి పథము పుస్తకం ఇంటర్మీడియట్ పాఠ్యాంశంగా కొన్నాళ్లు కొనసాగింది.ఈ కార్యక్రమంలో కవులు రచయితలు వేణుశ్రీ, సరిపల్లి కృష్ణారెడ్డి, బాలసాని రాజయ్య,కూకట్ల తిరుపతి, మార్వాడి సుదర్శన్, లక్ష్మణబోధి, గంద్ర లక్ష్మణరావు,బూర్ల వెంకటేశ్వర్లు,రంగినేని మోహనరావు,జూకంటి జగన్నాథం,కలవకుంట్ల రామకృష్ణ,సబ్బని లక్ష్మీనారాయణ, గాజోజు నాగభూషణం, బాలసాని కొమురయ్య, గుండు రమణయ్య, ఆడెపు లక్ష్మణ్,గడిపే మల్లేశం, వైరాగ్యం ప్రభాకర్, సమ్మయ్య, బుచ్చయ్య, నాస్తిక సంఘము నాయకులు జీడి సారయ్య, దళిత లేబరేషన్ నాయకులు మార్వాడి సుదర్శన్, విద్యార్థి సంఘము నాయకులు బాలసాని లెనిన్,అభిమానులుకవులు, రచయితలు తదితరులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

## దేవోజిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



**చురకలు విలేఖరి,ఇబ్రహీంపట్నం,ఏప్రిల్ 11 :** 42 సంవత్సరాలు అజ్ఞాతంలో గడిపి తన స్వగృహానికి చేరుకున్న మావోయిస్టు సెంట్రల్ కమిటీ కార్యదర్శి కోరుట్ల పట్టణానికి చెందిన తిప్పిరి తిరుపతి ఆలియాస్ దేవోజిని,ఇబ్రహీంపట్నం మండలం లోని డబ్బా గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్, బీసీ సెల్ మండల అధ్యక్షులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూస రాజేశ్వర్,డబ్బా గ్రామాభివృద్ధి కమిటీ మాజీ అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జానశంకర్‌లు కోరుట్ల పట్టణానికి వెళ్లి దేవోజీని మర్యాదపూర్వకంగా కలిసి ఆయన బాగోగులు తెలుసుకున్నారు.అజ్ఞాతంలో గడిపిన దినాలను తెలుసుకున్నారు. వారితోపాటు పలువురు నాయకులు ఉన్నారు.

# పూలే ఆశయాలు, కార్యాచరణ తరతరాలకు స్ఫూర్తిదాయకం

**-అణగారిన వర్గాల అభ్యున్నతికి, విద్యాభివృద్ధికి మహాత్మా జ్యోతిరావు పూలే కృషి**
**-పార్లమెంట్ కన్వీనర్, కార్పొరేటర్ బోయినపల్లి ప్రవీణ్ రావు**



**చురకలు ప్రతినిధి కరీంనగర్, ఏప్రిల్ 11 :** బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావుపూలే అని, ఆయన ఆశయాలు,కార్యచరణ తరతరాలకు స్ఫూర్తి దాయకమని పార్లమెంట్ కన్వీనర్,కార్పొరేటర్ బోయినపల్లి ప్రవీణ్ అన్నారు.శనివారం రోజున కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయంలో స్థానిక నేతలతో కలిసి పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బోయినపల్లి ప్రవీణ్ రావు మాట్లాడుతూ, మహిళా విద్య, దళిత, బడుగు వర్గాల హక్కులకు, కుల వ్యవస్థ నిర్మూలనకు పోరాడిన యోధుడు జ్యోతిరావు పూలే అని తెలిపారు.సామాజిక ఉద్యమాలు నడిపి నిస్వార్థంగా సామాజిక వికాసానికి విలువలు నేర్పుతూ మార్గదర్శిగా నిలిచారన్నారు. సమ సమాజ నిర్మాణంలో జ్యోతిరావు పూలే కీలక పాత్ర పోషించారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.మహాత్మా జ్యోతిరావు పూలే జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అభివర్ణించారు. పూలే ఆశయ సాధనకు కృషి చేయడమే మనం అర్పించే ఘన నివాళి అని బోయినపల్లి ప్రవీణ్ రావు తెలిపారు.

# హుజురాబాద్ ప్రజల ప్రాణాలు అంటే అంత అలుసా?

**-ఎవరికోసం ఈ డంపింగ్ యార్డ్?**
**-బి ఆర్ ఆర్ రాష్ట్ర మహిళా నేత పూసల ప్రభావతి రెడ్డి**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఏప్రిల్ 11 :** హుజురాబాద్ ప్రజల ప్రాణాలకు విలువ లేదా? భయంకరమైన కాలుష్యాన్ని వెదజల్లే డంపింగ్ యార్డ్, వేస్ట్ టు ఎనర్జీ యాడ్ నిర్మాణాన్ని వెంటనే రద్దు చేయాలని బి ఆర్ ఎస్ రాష్ట్ర మహిళా నేత పూసల ప్రభావతి రెడ్డి డిమాండ్ చేశారు. శని వారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ .. గత 20 రోజులుగా ఆందోళనలు జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతుంటే ప్రభుత్వం స్పందించకపోవడం దారుణ మని అన్నారు. పచ్చని పొలాల మధ్య రైతులకు మహిళలకు చిన్నారులకు నష్టం చేసే డంపింగ్ యార్డ్ ఎందుకు నిర్మిస్తున్నారని ఆమె ప్రశ్నించారు. ప్రభుత్వానికి వేరే దగ్గర భూములు లేవా? హుజురాబాద్ను ఒక స్మశాన వాటికలాగా మారుస్తారా? ఇక్కడ ప్రజల జీవితాలతో ఆడుకుంటారా అని ఆమె అన్నారు.ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా డంపింగ్ యార్డ్ పై ప్రభుత్వం ఎందుకు అంత పట్టుబడుతోంది? వందలాది ఎకరాలు డంపింగ్ యార్డ్ కు ఎందుకు కేటాయిస్తున్నారు? దీని వెనుక ఎవరి పాత్ర ఉంది? అన్నది అందరికీ బహిర్గతం చేయాలని అని ప్రభావతి రెడ్డి డిమాండ్ చేశారు. ఇప్పటికే హైవే నిర్మాణంతో ఇక్కడ భూముల ధరలు పడిపోయాయి? డంపింగ్ యార్డ్ నిర్మాణంతో.. ఇక ఎవరైనా తమ అవసరాలకు అమ్ముదామన్నా కొనేవారు లేరు?ఎంత చరిత్ర కలిగిన హుజురా బాద్ను నాశనం చేస్తారా? మీ కుట్రలకు బలి చేస్తారా? అలాగైతే ఈ ప్రభుత్వాన్ని ప్రజలు క్షమించరు... భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది అని ఆమె హెచ్చరించారు. హుజురాబాద్ లో గత 20 రోజులుగా జేఏసీ దీక్షలను నిర్వహిస్తున్న కమిటీని, ప్రత్యక్షంగా పరోక్షంగా సహకారం అందించిన వారికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు కానీ తలపెట్టే డంపింగ్ యార్డ్ నిర్మాణాన్ని వెంటనే రద్దు చేయాలని ప్రజలకు ఈ అంశంపై స్పష్టమైన క్లారిటీ ఇవ్వాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ప్రభుత్వంపై ఉందని ఆమె స్పష్టం చేశారు.

**కౌశిక్ రెడ్డి భేష్..**

హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి డంపింగ్ యార్డ్ రద్దు కోసం చేస్తున్న ప్రయత్నాలను బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర మహిళా నేత పూసల ప్రభావతి రెడ్డి ప్రశంసించారు. ఇప్పటికే ఆయన బందుకు పిలుపునిస్తే విజయ వంతం అయిందని, పట్టణ ప్రజలంతా దీక్షలకు సంఘీభావం తెలుపుతున్నారని, అలాగే జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ను, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును కలిసి డంపింగ్ యార్డ్ రద్దు కోసం వినతి పత్రాలు అందజేశారని గుర్తు చేశారు.అసెంబ్లీ లో మాట్లాడారని,ప్రభుత్వాన్ని నిలదీశారని, అలాగే హుజురాబాద్ జేఏసీ దీక్షలో పాల్గొన్నారని, రాత్రి కూడా దీక్షా శిబిరంలోని బస చేశారని అన్నారు. డంపింగ్ యార్డ్ రద్దు చేయకపోతే ప్రజలతో పాటు భవిష్యత్తు తరాలు ఇందుకు కారకులను క్షమించరని ప్రభావతి రెడ్డి స్పష్టం చేశారు.

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరిట...అర్హుల ఓట్లను తొలగించొద్దు

**-అర్హుల ఓట్లు తొలగించేందుకు బిజెపి కుట్ర**
**-కాంగ్రెస్ నేత వొడితల ప్రణవ్**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఏప్రిల్ 11 :** కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలోని బిజెపి ప్రభుత్వం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) పేరుతో పేద, మధ్య తరగతి ప్రజలను ఓటు హక్కుకు దూరం చేస్తోందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆరోపించారు. శనివారం హుజూరాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏఐసిసి పరిశీలకులు, రాష్ట్ర పిసీసీ ప్రధాన కార్యదర్శి ఆడమ్ రాజ్ దెక్కపాటి, కాశపాక రాజేష్ లతో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ దేశంలో ఎస్ఐఆర్ విధానం వల్ల పన్నెండు రాష్ట్రాల్లో అర్హత కలిగిన ఓటర్ల ఓట్లను తొలగించారని మండిపడ్డారు. అధికారులు ఓటు హక్కు కోసం సామాన్య నిరుపేద వర్గాల నుండి ఆధారాలు అడుగుతున్నారని, పుట్టినప్పటి నుండి ఇక్కడే ఉన్న వారికి ఆధారాలు ఏం ఉంటాయని, వారు ఇక్కడి మనసులు కాదా? వారికి ఓటు హక్కు కల్పించే బాధ్యత ఎన్నికల కమిషన్కు ప్రభుత్వానికి లేదా అని ఆయన ప్రశ్నించారు. అర్హుల ఓట్లను తొలగించడం ద్వారా ఎన్నికల్లో దొంగ చాటుగా గెలవాలని బిజెపి ప్రయత్నాలు చేస్తోందని వారి ప్రయత్నాలు తిప్పి కొడతామని అన్నారు. బడుగు బలహీన వర్గాలు కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉంటాయని ఉద్దేశంతో వారి ఓట్లే ఎక్కువ తొలగిస్తున్నారని గుర్తు చేశారు. ఇలాంటి తప్పులు తెలంగాణలో జరగకుండా నియోజకవర్గ పరిధిలో బూత్ లెవల్ కమిటిలను నియమించి వారి వివరాలు రాష్ట్ర పిసీసీ కి అందిస్తున్నామని, గత ఎన్నికల్లో తప్పులు పునరావృతం కాకుండా కమిటీ చర్యలు తీసుకుంటుందని అధికారుల దృష్టికి తీసుకు వెళుతుందని తెలిపారు. ఓటుహక్కు విషయంలో సమస్య ఏర్పడినప్పుడు పరిష్కారానికి ఈ కమిటీ చొరవ చూస్తుందని, బీహార్ రాష్ట్రంలో అక్రమ చొరబాటు దారుల పేర్లతో అనేక మంది బిజెపి వ్యతిరేక భావజాలం కలిగిన మైనారిటీ, బీసీ, ఎస్సీ ఓట్లను తొలగించారని, దీనిపై రాహుల్ గాంధీ వివరంగా ఎన్నికల కమిషన్ కు నివేదిక సమర్పించారని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని, కౌన్సిలర్లు, పట్టణ, మండల అధ్యక్షులు, మహిళా, యూత్ కాంగ్రెస్, సోషల్ మీడియా, మైనారిటీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**చురకలు విలేకరి, ధర్మపురి, ఏప్రిల్ 11 :** ధర్మపురి బార్ అసోసియేషన్ అధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి ఘనంగా నిర్వహించారు మహాత్మా జ్యోతిరావుపూలే చేసిన సామాజిక ఉద్యమాలు,సేవలను కొనియాడారు. సమాజంలో సమానత్వం, విద్యా విస్తరణ కోసం ఆయన చేసిన కృషి ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని అధ్యక్షులు బందెల రమేష్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మామిడాల శ్రీకాంత్ కుమార్, మహిళ ప్రధినిధి కలమడుగు కీర్తి, న్యాయవాదులు రౌతూ రాజేష్, అలుక వినోద్ కుమార్, కస్తూరి శరత్ కుమార్, జాజల రమేష్లు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**చురకలు విలేకరి,గొల్లపల్లి,ఏప్రిల్ 11 :** గొల్లపల్లి మండల కేంద్రంలోని శనివారం మోడల్ స్కూల్లో ప్రిన్సిపల్ రవి సుంకరి ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని నిర్వహించారు.ఈ సందర్భంగా మహాత్మ జ్యోతిరావు పూలే సమాజానికి చేసినటువంటి సేవలను విద్యార్థులకు వివరించారు.సోషల్ రిఫార్మర్, సంఘసంస్కర్త, ఆధునిక భారతదేశ నిర్మాత అయిన జ్యోతిరావు పూలే సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిబా పూలే ఆశయాలను కొనసాగిస్తాం

**-కాంగ్రెస్ నేత వొడితల ప్రణవ్**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఏప్రిల్ 11 :** సమాజంలో విద్య సమాన హక్కు అని,కులాలకు,మతాలకు అతీతంగా విద్య అందరికీ అందివ్వాలని నినదించిన మహనీయులు మహాత్మజ్యోతిబాపూలే దంపతులు అని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. శనివారం హుజురాబాద్ పట్టణంలో జ్యోతి రావు పూలే 200వ జయంతి కార్యక్రమం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా ప్రణవ్ హాజరయ్యారు. పూలే చిత్రపటానికి ప్రణవ్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్..పూలే ఆశయాలను ఆదర్శంగా తీసుకొని వాటికి అనుగుణంగా పనిచేశారని,రానున్న తరాలకు మహనీయులను స్మరించుకు నేందుకు ఈ వేదికలు చాలా ఉపయోగపడుతాయని అన్నారు. హుజురాబాద్ లో పూలే విగ్రహం ఏర్పాటు చేయాలని కమిటీ వారు కోరగా సానుకూలంగా స్పందించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యా వ్యవస్థ మెరుగైన స్థాయిలో ఉందని, స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యాశాఖ మంత్రిగా ఉండడం ,వారి ఆధ్వర్యంలో ప్రైవేట్ పాఠశాలల కంటే ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో, పూలే విద్యాలయాల్లో తీర్చిదిద్దుకుంటున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో పీసీసీ అబ్జర్వర్లు, హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని, కౌన్సిలర్లు, పూలే జయంతి కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అందరి దృష్టి.. నియోజకవర్గాల పునర్విభజనపైనే..!

**-మారనున్న రాజకీయ ముఖచిత్రాలు?**
**-హుజురాబాద్ పరిస్థితి ఏమిటో?**

(కోరెం సుధాకర్ రెడ్డి చురకలు ప్రతినిధి హుజురాబాద్)



కేంద్ర ప్రభుత్వం జనగణన, నియోజకవర్గాల పునర్విభజన ప్రకటన చేయడంతో అందరి దృష్టి ఈ అంశం పైనే కేంద్రీకృతమైంది. కేంద్రం చెప్పిన ప్రకారం 50% నియోజక వర్గాలు రాష్ట్రంలో పెరగనున్నాయి.ఇటు పార్లమెంట్ స్థానాలు అటు అసెంబ్లీ స్థానాలు 50 శాతం పెరుగుతాయి. ఈ ప్రకారంగా పూర్వ కరీంనగర్ జిల్లాలో ప్రస్తుతం 13 నియోజకవర్గాలు ఉండగా ఈ సంఖ్య 19కి గాని లేదా 20గాని చేరుకుంటుంది.అయితే హుజురాబాద్ పరిస్థితి ఏమిటి అన్న చర్చ స్థానికంగా జరుగుతోంది. జనాభా ప్రాతిపదికన పునర్విభజనలో భాగంగా హుజురాబాద్ ప్రాంతం ఎలా ఉండబోతోంది అన్నది ప్రాధాన్యత సంతరించుకుంది. 2009కి ముందు హుజురాబాద్, ఎలుకతుర్తి, భీమదేవరపల్లి, సైదాపూర్ నాలుగు మండలాలు కలిపి నియోజకవర్గంగా ఉండేవి. కమలాపూర్ శంకరపట్నం హుస్నాబాద్ మండలాలకు చెందిన కొన్ని గ్రామాలు కూడా హుజురాబాద్ నియోజకవర్గం లోనే ఉండేవి. అలాగే కమలాపూర్ కేంద్రంగా కమలాపూర్ నియోజకవర్గం కమలాపూర్, జమ్మికుంట,వీణవంక, శంకరపట్నం మండలాలతో ఉండేది.2009లో నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా హుజురాబాద్, జమ్మికుంట, కమలాపూర్, ఇల్లందకుంట, వీణవంక మండలాలతో హుజురాబాద్ నియోజక వర్గం ఏర్పాటు కాగా.. శంకరపట్నం మానకొండూరులోకి వెళ్ళింది. అలాగే ఎలుకతుర్తి, భీమదేవరపల్లి, సైదాపూర్ హుస్నాబాద్ నియోజకవర్గంలోకి వెళ్లాయి. అయితే గత ప్రభుత్వ పాలనలో కొత్త జిల్లాలు ఏర్పడగా.. కమలాపూర్ ఎల్కతుర్తి భీమదేవరపల్లి హనుమకొండ జిల్లాలోకి, సైదాపూర్ హుజురాబాద్ జమ్మికుంట ఇల్లంతకుంట వీణవంక కరీంనగర్ జిల్లాలో చేర్చారు. కొత్త అసెంబ్లీ నియోజకవర్గాల ఏర్పాటు జిల్లాల ప్రాతిపదికనే ఉంటుంది అనే వాదన వినిపిస్తోంది. అయితే నియోజకవర్గాల రిజర్వేషన్లు కూడా మారతాయనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. పెరిగే నియోజకవర్గాల సంఖ్య ప్రకారం దామాషా పద్ధతిన ఎస్సీ రిజర్వుడు స్థానాల సంఖ్య పెరగనుంది. అలాగే మహిళా రిజర్వేషన్ కూడా 33% రానుంది. రిజర్వేషన్లు కూడా జనాభా ప్రాతిపదికనే ఖరారు చేయనున్నారు. ప్రస్తుతం సుమారు రెండున్నర లక్షల జనాభాకు ఒక నియోజకవర్గం ఉండగా.. కొత్త నియోజకవర్గాల జనాభా రెండు లక్షల వరకు ఉండవచ్చని అంచనా. మూడు లేదా నాలుగు మండలాలకు ఒక నియోజకవర్గం ఉండే అవకాశం ఉంది. నియోజకవర్గాల పెంపుపై స్థానికంగా రాజకీయ వర్గాల్లో జరుగుతున్న చర్చ ఆసక్తిని కలిగిస్తోంది. సైదాపూర్ హుజురాబాద్ నియోజకవర్గంలోకి వస్తుందని,శంకరపట్నం కూడా రావచ్చనే చర్చ జరుగుతోంది. కమలాపూర్ ఎల్కతుర్తి హనుమకొండ జిల్లాలో ఉన్నందున అవి రెండు సాంకేతికంగా ఒక నియోజకవర్గం పరిధిలో ఉంటా యని పలువురు చెప్పున్నారు.అలాగే జమ్మికుంట వీణవంక ఇల్లందకుంట ఒకే నియోజక వర్గం పరిధిలో ఉండే అవకాశం ఉంది.అయితే రిజర్వేషన్లు కూడా మారే అవకాశం ఉంది. అసెంబ్లీ ఎన్నికలకు మరో మూడేళ్ల సమయం ఉన్నందున.. వచ్చే ఎన్నికలు కొత్తనియోజకవర్గాల్లోనే జరగనున్నాయి.

**ఎవరు ఎటు?**

ప్రస్తుతం హుజురాబాద్ ప్రాంతం లో బి ఆర్ ఎస్ పార్టీ నుండి ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నా రు. కాంగ్రెస్ నుండి వొడితల ప్రణవ్ బాబు,బిజెపి నుండి మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఉన్నారు.కొత్త నియోజకవర్గాల్లో ఎవరు ఎక్కడ ఉంటారు?ప్రాతినిధ్యం వహిస్తారు అన్నది..ఇప్పుడే స్పష్టంగా చెప్పలేకుండా ఉంది.కొత్త నియోజకవర్గాల ఏర్పాటుతో రాజకీయముఖచిత్రాలు మారనున్నాయి.

# గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్టు




చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 11 : జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు, జగిత్యాల డిఎస్పీ రఘు చందర్ సూచనల మేరకు శనివారం సమయంలో ఒక వ్యక్తి ప్రభుత్వ నిషేధిత గంజాయి నమ్మడానికి వస్తున్నాడని వచ్చిన నమ్మదగిన సమాచారం మేరకు గొల్లపల్లి రోడ్డు లోని విద్యానగర్ బైపాస్ లో జగిత్యాల టౌన్ ఎస్ఐ ఎన్.సధాకర్ తమ సిబ్బందితో వాహన తనిఖీ నిర్వహిం చారు. సమయంలో అనుమానాస్పద కదలికలతో వస్తున్న వ్యక్తిని పట్టుకొని పోలీసు వారు విచారించగా అట్టి వ్యక్తి దగ్గర ప్రభుత్వ నిషేధిత గంజాయి లభ్యమైందని ఎస్ఐ సధాకర్ తెలిపారు. నిందితుడు గౌస్ ఖాన్ మహారాష్ట్రలోని నాందేడ్ కు చెందిన వాడని, వెంటనే ఎస్సై సధాకర్ పంచుల సమక్షంలో నిందితుని వద్ద గల 270 గ్రాముల గంజాయిని సీజ్ చేసి నిందితుడి అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కి తీసుకురాగా జగిత్యాల టౌన్ ఎస్సై ఎం.సుప్రియ నిందితుడిని రిమాండ్‌కు తరలించారు. ఈ నిందితునిపై గతంలో జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు కేసులు కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక కేసు మొత్తం నాలుగు కేసులు నమోదయ్యాయి. జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా ప్రభుత్వ నిషేధిత గంజాయిని అమ్మడానికి వచ్చినా,గంజాయి సేవించే యువకులను ఎవరైనా ప్రోత్సహించినా వారిని ఉపేక్షించేది లేదని వారి పైన కఠిన చర్యలు ఉంటాయని అటువంటి వారు ఎవరైనా ఉంటే ఆ సమాచారాన్ని వెంటనే తమ దృష్టిలోకి తీసుకురావాలని వివరాలు తెలిపిన వారి యొక్క పేర్లు గోప్యంగా ఉంచబడుతాయని జగిత్యాల టౌన్ ఇన్స్పెక్టర్ పి.కరుణాకర్ తెలిపారు.

## కుల వివక్షకు వ్యతిరేకంగా, మహిళల హక్కుల కోసం

# అహర్నిశలు శ్రమించిన మహానుభావుడు

**-ఏ జి పి పసుల కృష్ణ ఏఎంసి చైర్మన్ షేక్ సబేరా బేగం సర్పంచుల పోరం మండల అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య**
**-జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళు లు అర్పించారు**




చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 11 : కుల వివక్షకు వ్యతిరేకం గా,మహిళల హక్కుల కోసం అహర్నిశ లు శ్రమించిన మహానుభావుడు మహాత్మ జ్యోతిబాపూలే అని ఏజిపి పసుల కృష్ణ ఏఎంసి చైర్మన్ షేక్ సబేరా బేగం సర్పంచుల పోరం మండల అధ్యక్షులు దొమ్మాటి నరసయ్యలు కొని ఆడారు మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద ఎన్నడు లేని విధంగా కామారెడ్డి సిరిసిల్ల ప్రధాన రహదారి వన్ సైడ్‌లో ఎల్లారెడ్డిపేట మండల మహాత్ముల జయంతి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యం లో సభావేదికపై మహాత్మ జ్యోతిబాపూలే చిత్రపటాన్ని ఏర్పాటు చేసి కమిటీ సభ్యులు ప్రజాప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు కుల సంఘాల ప్రతినిధులు కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఏజిపి పసుల కృష్ణ మాట్లాడుతూ సామాజిక సమస్యలపై అలుపెరగని పోరాటం చేసిన గొప్ప సంఘ సంస్కర్త జ్యోతిరావుపూలే అని కొనియాడారు. సామాజిక విప్లవ పితామహుడు మహానుభావుడు మనకు ఎప్పటికీ ఆదర్శం. ఆయన చూపిన మార్గంలో నడవడం మన సామాజిక బాధ్యత. 'విద్య లేనివాడు వివేకం కోల్పోతాడు, వివేకం లేనివాడు నైతికత కోల్పోతాడు, నైతికత లేనివాడు అభివృద్ధిని కోల్పోతాడు' అని ఆయన చేసిన బోధనలు ప్రతి ఒక్కరూ గుర్తుంచు కోవాలన్నారు 18 27లో ఏప్రిల్ 11న జన్మించాడని 1890 వరకు ఆయన కొనసాగరన్నారు.సావిత్రిబాయి పూలేను 14 సంవత్సరాల వయసులో వివాహం చేసుకొని అనంతరం ఆమెను చదివించి టీచర్ ట్రైనింగ్ ఇప్పించగా తొలి మహిళ ఉపాధ్యాయులుగా ఆమె ఉద్యోగంలో చేరారన్నారు.మహిళలు చదివి సమాజంలో ఉద్ధరించాలంటే మహిళలకు చదువు అవసరం అని అనేక పాఠశాలలో నెలకొల్పినారని ఆయన గుర్తు చేశారు.ఏం సి చైర్మన్ గౌస్ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు దొమ్మటి నరసయ్య మాట్లాడుతూ దళితుల అభ్యున్నతి, అంటరానితనం,కులవ్యవస్థ నిర్మూలనకు ఆయన జీవితాంతం కృషిచేశారు. విద్య ప్రాముఖ్యతను సమాజానికి తెలియ జేశారు.ఆయన జయంతిని ప్రజా ప్రభుత్వం రాష్ట్ర పండుగగా నిర్వహిస్తోంది.సామాజిక సమస్యలపై అలుపెరగని పోరాటం చేసిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని వారి ఆశయ సాధనకు అందరం కృషి చేద్దామనన్నారు, డిప్యూటీ ఎమ్మార్వో గోపాల్,మాజీ జెడ్పిటిసి సభ్యులు చీటీ లక్ష్మణరావు,మాజీ ఎంపీపీ పిల్లి రేణుక కిషన్ జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, తిమ్మాపూర్ సర్పంచ్ అందే సుభాష్ అగ్రహారం సర్పంచ్ మామిళ్ల కిషన్ , మహాత్ముల జయంతి ఉత్సవాల కమిటీ మండల కన్వీనర్ బండారి బాల్ రెడ్డి, కో కన్వీనర్ ఖానాపూర్ లక్ష్మణ్, మీసం రాజ్యం నంది కిషన్ గుర్రాల రాజిరెడ్డి పెద్దూరి కిష్టయ్య కంచర్ల నర్సింలు , సింగారం దేవరాజు,తిరుపతి, జితేందర్, కంచర్ల పరుశురాములు మానుక కుమార్ యాదవ్, మాలోత్ కిరణ్ నాయక్ అనిల్ ఎడ్ల సందీప్ కనకట్ల మహేందర్ తిరుపతి దండు శ్రీనివాస్ కంచర్ల రాజు మజీద్ సాదుల్లా బాయి జజ్జరి దేవేందర్ కదిరి శ్రీనివాస్ గౌడ్ మధు యాదవ్ గొల్లపల్లి మల్లేశం వివిధ కుల సంఘాల పెద్దలు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## మాజీ వీఆర్వో బాల్ రెడ్డి

# దశదినకర్మలో పలువురు నివాళులు



**-జర్నలిస్ట్ రఘునాథ్ రెడ్డికి పలువురి పరామర్శ**

చురకలు విలేఖరి చిగురుమామిడి ఏప్రిల్ 11 : మండలంలోని గుణుకులపల్లె గ్రామ పరిధిలోని అరకాలపల్లెకు చెందిన మాజీ విఆర్ఓ,ఇందుర్తి పాలకేంద్రం తొలి చైర్మన్ గాదె బాల్ రెడ్డి దశదినకర్మ కార్యక్రమంలో పలువురు పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మార్క రాజ్ కుమార్ గౌడ్,సర్పంచులు చింతపూల నరేందర్,కొంకట మౌనిక,పీచు సత్యనారాయణ రెడ్డి, నాయకులు చిట్టుమల్ల రవీందర్, గవ్వ వంశీధర్ రెడ్డి,సాంబారి కొమురయ్యలు బాల్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం పలువురు మాట్లాడుతూ పాల ఉత్పత్తిదారులకు,రైతులకు చైర్మన్ గా అనేక సేవలు అందించాలని గుర్తు చేశారు. వీఆర్వో గా క్రమశిక్షణ గల ఉద్యోగిగా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించారని,బాల్ రెడ్డి చేసిన సేవలు మరువలేనివని పలువురు పేర్కొన్నారు. జర్నలిస్ట్ రఘునాథ్ రెడ్డి ని పలువురు పరామర్శించి బాల్ రెడ్డి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని ఓదార్చారు.ఈ కార్యక్రమంలో చింతపుల నాగయ్య,ముస్కు అంజిరెడ్డి, బూడిద సదాశివ,బదుకోలు దేవేందర్ రెడ్డి,కుతుబుద్దీన్,యాళ్ల జనార్దన్ రెడ్డి,కాసుగంటి సత్యం రెడ్డి,తోట సతీష్,పచ్చిమట్ల జగన్, మధుసూదన్, అందె సంపత్,తదితరులు పాల్గొన్నారు.